# రేపు వడ్డీ లేని రుణాల పంపిణీ

## స్వయం సహాయక సంఘాలకు 304 కోట్ల రుణాలు

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, సమగ్ర సమన్వయంతో ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు విక్రమార్క మల్లు కలెక్టర్లను ఆదేశించారు. మొత్తం 3.50 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 304 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారని, ముందస్తుగా సమాచారం అందించి సమన్వయాన్ని బలోపేతం చేయాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌కు సూచించారు.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, డీడీ9 వార్త

7 లో



DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, నవంబర్ 25, 2025





# బీసీలపై పక్షపాతమా!

## ఒక్కసారిగా భగ్గుమన్న బీసీ వర్గాలు

- ప్రతిసారీ చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో బీసీలు
- అయినా సర్పంచ్ స్థానాల్లో రిజర్వేషన్ లేకపోవడం దారుణం
- రాజకీయంగా న్యాయమా అనే ప్రశ్న?
- జిల్లాలో బీసీలకు ఒక్క సర్పంచ్ స్థానం కూడా కేటాయించని వైనం
- ఎవరి నోట విన్నా ఇదే చర్చ

జిల్లాలో బీసీలకు అన్యాయం జరుగుతుందనే భావన నిపుణుల వర్గాల్లో మరింతగా చర్చనీయాంశంగా మారింది. రాజకీయంగా, సామాజికంగా కీలకమైన పాత్ర పోషిస్తున్న బీసీ వర్గాలు తగిన స్థానం పొందకుండా పక్కనపడుతున్నాయనే అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించకపోవడం, ఆగ్రహం వ్యక్తం అవుతుంది ని నిపుణులు సూచిస్తున్నారు..

పినపాక / నవంబర్ డి డి 9 వార్త

6 లో




# సొమ్మొకరిది సోకొకరిది!

- మేడారం పనులకు నాసిరకం ఇసుక
- జంపన్నవాగు ఇసుకనాణ్యమైనది పోస్తే పైసలు మిగలవు
- ఖచర ఖచరాదైతే సగానికి సగం పైసలు మిగులుతాయి
- బహిరంగంగా ఇసుక రవాణా చేస్తుంది అందరికి తెల్సిందే..



5 లో



5 లో

## మహిళల ఆర్థిక అభివృద్ధిపై

# ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- మెడికల్ క్యాంపును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి
- గ్రామాల అభివృద్ధికి ఐక్యత అవసరం
- 175 మహిళాలకు ఉచిత శిక్షణ ధృవీకరణ పత్రం, ఉచిత కుట్టు మిషన్ ల పంపిణీ
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

బీడీ 9 వార్త, ములుగు బ్యూరో: మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, గ్రామాల అభివృద్ధికి ఐక్యత అవసరమని, పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

# రోడ్డు విస్తరణతో మేడారం భక్తులకు మోక్షం

- శతాబ్దాల కాలంగా ఈప్రధాన రోడ్డు విస్తరణ లేదు
- పూజారుల సూచనతో సీతక్క కృషి ఎంతో ఉంది
- లక్షలాది మందిభక్తులకు వెసులుబాటు
- 3 కిలోమీటర్లు, రూ.41 కోట్లతో పనులు

3 లో



# ముత్తంగి అలంకారంలో భద్రాద్రి రామయ్య



**భద్రాచలం, నవంబర్ 24 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో సోమవారం స్వామి వారు ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్య కల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.



# హలో మాలా–చలో రిబ్బెనకు రెడీ అవ్వండి: మాల మహానాడు పిలుపు

- **రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న మాలల పోరు గర్జన సభ**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 24 (డిడి9 వార్త):**

గోదావరిఖని మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దేవి లక్ష్మీ నర్సయ్య ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షుడు డా. పసుల రాంమూర్తి, నవంబర్ 26న ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా రిబ్బెన మండలంలో జరిగే "హలోమాలా - చలోరిబ్బెన" మాలల పోరు గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డా. రాంమూర్తి మాట్లాడుతూ...., భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి గ్రామ ప్రజలు, యువత, కుటుంబాలతో కలిసి పెద్ద సంఖ్యలో ఈ గర్జన సభకు రావాలని కోరారు. రాజ్యాంగం మన ఆత్మగౌరవానికి, సమానత్వానికి బలమైన ఆయుధమని గుర్తుచేశారు. మాల మహానాడు ఆశయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం ప్రతి వ్యక్తిసామాజిక బాధ్యత అని, అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాపాడేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. సమావేశంలోజాతీయ మహిళా కార్యదర్శి జూపాక పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్, జాతీయ కార్యదర్శి మగ్గిడి దీపక్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరిమల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జయప్రదం చేయండి..

**నవంబర్ 24 డిడి9 వార్త వెంకటా-పురం.**

నవంబర్ 26 భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ ర్యాలీని సభను జయప్రదం చేయాలని, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు తిప్పినపల్లి రాంబాబు,వేల్పుల రామ్ కుమార్ పిలుపునివ్వడం జరిగింది.గుజరాత్ రాష్ట్రంలో దళిత మహిళపై జరిగిన అత్యాచారాన్ని ఖండించకుండా అరెస్టులు చేయకుండా హత్యాచారం చేసిన అతనికి పూలమాల తో సత్కరించడం రాజ్యాంగాన్ని హేళన చేయడం కదా అని విమర్శించారు.సుప్రీం కోర్ట్ సి జే గవాయి పై బూటు తో జరిగిన దాడి రాజ్యాంగ ఉల్లంఘన కదా అని మండిపడ్డారు.బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని తెలియజేశారు.రాజ్యాంగాన్ని. రక్షించుకోవాల్సిన.బాధ్యత యావత్ భారత దేశ ప్రజలందరి పైనవుందని, నవంబర్ 26 భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ రోజున ములుగు జిల్లాలో జరిగే.భారీ బహిరంగ ర్యాలీని పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. మాదిగ జాగృతి జిల్లా నాయకులు వేల్పుల రామ్ కుమార్,ఏసు,గావిడి రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి: వామపక్షల డిమాండ్

- **నవంబర్ 29న వామపక్ష అఖిలపక్షాల భారీ నిరసన పిలుపు**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 24 (డిడి9 వార్త):**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. గోదావరిఖని సెరి ఫంక్షన్ హాల్‌లో అన్ని వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ, ఛత్తీస్‌గఢ్‌లో కర్రెగుట్ట ప్రాంతంలో ఆదివాసీల పై కేంద్ర బలగాలు నిర్వహిస్తున్న హింస, బూటకపు ఎన్‌కౌంటర్లను తీవ్రంగా ఖండించారు. మార్చి 2026 నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని కేంద్రం ప్రకటించడం అణిచివేత చర్య అంటూ విమర్శించిన ఆయన, ఆదివాసీల రక్షణ పేరుతో జరుగుతున్న ఈ మారణహోమం కార్పొరేట్ ప్రయోజనాలకే సేవ చేస్తోందని ఆరోపించారు. ఆరు నెలల కాల్పుల విరమణకు మావోయిస్టులు సిద్ధమని, తాము కూడా కేంద్రానికి లేఖ పంపినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయకపోతే వామపక్ష పార్టీలతో కలిసి డిల్లీ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. నవంబర్ 29న గోదావరిఖనిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.






# డ్రంక్ అండ్ డ్రైవ్ కు చెక్! రెండోసారి దొరికితే నేరుగా జైలు

- **రామగుండం ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో 9 మంది పట్టుబడగా 8 మందికి రూ.16 వేల జరిమానా , రెండోసారి పట్టుబడిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష**



**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 24 (డిడి9 వార్త):**

రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడిన 9 మందిని గోదావరిఖని సెకండ్ అదనపు మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ గారి ఎదుట హాజరుపరచగా, 8 మందికి మొత్తం రూ.16,000 జరిమానా విధించారు. ఒక వ్యక్తి రెండోసారి డ్రంక్ & డ్రైవ్ కేసులో పట్టుబడినందుకు కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. శిక్ష ఖరారు అయిన వ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో.. ప్రతిభ గల క్రీడాకారులను

# వెలికి తీయడమే ముఖ్య ఉద్దేశం..

**నవంబర్ 24 డిడి 9 వార్త వెంకటాపురం.**

మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి క్రికెట్ క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ద తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (TCA) గోల్డ్ కప్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో ములుగు జిల్లా పది మండలాల క్రికెట్ క్రీడాకారుల అండర్ 19 మరియు సీనియర్స్ ఓ పెన్ టు ఆల్ 30 సంవత్సరాల లోపు క్రికెట్ క్రీడాకారుల నైపుణ్యాన్ని పరీక్ష చేసి ప్రతిభగల క్రీడాకారులకు ఎంపిక చేయడం జరుగుతుందని,

**స్థలము : ఏటూర్ నాగారం ZPHS పాఠశాల మైదానంలో**

(25/11/2025) మంగళవారం రోజున ఉదయం 10:00 నుండి సాయంత్రం 4 :00pm గంటల వరకు ఎంపిక చేయడం, అలాగే క్రికెట్ ఎంపిక ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రికెట్ వైట్ డ్రెస్ మరియు సొంత క్రికెట్ కిట్టు తో పాటు SSC Memo , ఆధార్ కార్డు తీసుకొని రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా క్రికెట్ ప్రెసిడెంట్ చింతలపూడి భాస్కర్ రెడ్డి , సెక్రెటరీ కోడి వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ అజ్మీరా వెంకట్రామ్ , క్రికెట్ హెడ్ కోచ్ లకవత్ రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

- **సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**
- **సిపిఐఎం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన వినతిపత్రం**




**భద్రాచలం, నవంబర్ 24 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించాలని శిధిలవస్థకు చేరిపై వంగిపోయి విరిగిపోవటానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని వెంటనే విద్యుత్ శాఖ అధికారులు నివాస ప్రాంతాలలో పర్యటించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి టెక్నికల్ ఏఈ రోహిణి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ అశోక్ నగర్ కొత్త కాలనీలో కేవలం నాలుగడుగుల ఎత్తులోనే విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఉండటం వల్ల గేదెలు విద్యుత్ ప్రమాదం గురై మరణిస్తున్నాయని చిన్నపిల్లలకు సైతం అందే ఎత్తులో ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ట్రాన్స్‌ఫారాన్ని ఎత్తుపెంచాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్పందించడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా కొత్త కాలనీలో 30 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి విరిగిపోవటానికి సిద్ధంగా ఉన్నావని వాటి స్థానంలో కొత్త స్తంభాలు వేయాలని డిమాండ్ చేశారు. రాజుపేట కాలనీలో ఇండ్ల మీద నుండి విద్యుత్ లైన్ లు ఉండటం కరెంటు పోల్ ఇరిగిపోవటం వంటి సమస్యలు ప్రజల్ని వేధిస్తున్నాయని వెంటనే విద్యుత్ శాఖ అధికారులు రాజుపేట కాలనీలో పర్యటించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి సోమవారం విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రజా దర్బారు నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకునే విద్యుత్ శాఖ అధికారులు 12 గంటల అవుతున్న ఒక అధికారి కూడా అందుబాటులో లేరని ప్రజాపాలనంటే ఇదేనా అని గడ్డం స్వామి ప్రశ్నించారు. ప్రజా దర్బార్ ని ర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకునే విద్యుత్ శాఖ అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సమస్యలు పరిష్కరించాలని వెంకట్రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి జీవనజ్యోతి కనక శ్రీ శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ చెన్నూరు వెంకటరమణ నాయకులు హైమావతి లంబురమణ కాకా రమణ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డువిస్తరణతో మేడారం భక్తు లకు మోక్షం..!!





- **శతాబ్దాల కాలంగా ఈప్రధాన రోడ్డు విస్తరణ లేదు,,**
- **పూజారుల సూచనతో సీతక్క కృషి ఎంతో ఉంది,,,**
- **లక్షలాది మందిభక్తులకు మం చి వెసులుబాటు,,**
- **3 కిలోమీటర్లు, రు41 కోట్లతో పనులు సాగెను,,**
- **పనులు నాణ్యతగా,పటిష్టంగా చేస్తుండెను,,**

**ఏటూరునాగారం క్రైంనవంబర్ 24 (డిడి9 వార్త)**

మహజాతరకు దేవతలదర్సనానికి మేడారం వచ్చే భక్తులకు మోక్షం కలిగింది రోడ్డువిస్తరణ చేపట్టారు, పనులుముమ్మరంగక సాగుతున్నాయి గతంలో 60 ఏండ్లుగా రోడ్డువిస్తరణలేదు. ఏ ప్రభుత్వం కూడ ఈ రోడ్డుపైదృష్టి పెట్టలేదనె ఆరోపనలు ఉన్నాయి,ఆర్టీసి బస్సులో బస్టాండులో దిగినలక్షలాది మందిభక్తులు మూట,ముల్లె తలపై పెట్టుకుని, పిల్లా,పాపలతో కాలినడకన ఇరుకురోడ్డు ఇబ్బందులు పడేది, కాలినడకన 3 కిలొమిటర్లదూరంలోని జంపన్నవాగును సందర్సించెది, అందులొమునిగి పుణ్యస్నానాలు చేసి బట్టలను మార్చుకుని తిరిగిగద్దెలకు వచ్చెది. ఈవిదంగా 40 ఏండ్లదాక ఇబ్బందులు పడ్డారు.

**ఎట్టకేలకు రోడ్డువిస్తరణ,,!!**

ఎట్టకేలకు మేడారం ఊరిలోని ప్రదానరోడ్డు విస్తరణకు రూ39,50 కోట్లు మంజూరి కాగా పి ఆర్ ద్వార ఈపనులు చేపట్టారు పనులుచేపట్టిన కాంట్రాక్టర్ పనులను నాణ్యతగా నీళ్లుచల్లుతు, క్యూరింగు చేస్తూ,మిషన్లద్వార పనులను చేపిస్తున్నారు, ఈరోడ్డువిస్తరణతొ భక్తులకు కష్టాలుతప్పాయని అంటున్నారు,,బస్టాండులొ దిగినభక్తులకు మెరుగైన సౌకర్యం ఉండటంతొ సులబంగక వాగుకుచేరుకోవచ్చును, అంతెకాకుండా గతంలొ రోడ్డు ఇరుకుగా ఉండటంతొ మూటలు, ముళ్లెలు పోయెది, పిల్లలుకూడ తప్పిపోయెది, ఇప్పుడు అటువంటి ఇబ్బందులు లేకుండా రోడ్డువిస్తరణ జరుగుతుంది, భక్తులు మాత్రం అదికారులను, కాంట్రాక్టర్ ను జిల్లాకలెక్టర్ ను ముఖ్యంగా సీతక్కకు అభినందనలు తెలుపుతున్నారు సీతక్కపు ణ్యం వల్లనె రోడ్డు అభివృద్ధి సాద్యమయిం దని హర్షంవ్యక్తం చేస్తున్నారు,

**డెడ్ లైన్ రాకముందే కావాలె!**

రోడ్ విస్తరణ పనులు మాత్రం డెడ్ లైన్ విధించారు. అధి రాకముందు పూర్తయితేనె బాగుంటుంది ఇటు అదికారులు బదునామ్ కాకుండా, అటు కాంట్రాక్టర్ బ్లాక్ లీస్టులొ పడకుండా ఉంటుంది, లేకపోతె మంత్రి ఆగ్రహనికి ఆ ఇద్దరు బలికావల్సివస్తుంది,



## రోడ్డు పనులు ప్రారంభించిన మంత్రి సీతక్క

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు మండలం లోని జంగాలపల్లి గ్రామం లో 20 కోట్ల నిధులతో జంగాలపల్లి నుండి గాంధీనగర్ రహదారి కి.టి . 0/0 నుండి 17/0, 19/524/030 వరకు రోడ్డు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి శంకుస్థాపన చేశారు.



## మైక్రోఫైనాన్స్ మాఫియా ఆగడాలను ప్రభుత్వం తక్షణమే నిలువరించాలి: లకావత్ నర్సింహ నాయక్

**గోవిందరావుపేట, నవంబర్ 24 డి 9 వార్త ప్రతినిధి**

మండల పరిధిలో మైక్రోఫైనాన్స్ మాఫియా ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో, అమాయక ప్రజలపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం, పోలీసులు అప్రయత్నంగా వ్యవహరిస్తే పరిస్థితులు మరింత విషమించవచ్చని ఆయన హెచ్చరించారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో కొందరు వ్యక్తులు కలిసి ముఠాగా ఏర్పడి, ప్రజల ఆర్థిక బలహీనతను అవకాశంగా మార్చుకొని, అధిక వడ్డీలకు లోన్లు ఇప్పిస్తూ భారీగా కమిషన్లు వసూలు చేస్తున్నారని నాయక్ తెలిపారు. ప్రతి వారం "ముక్కుపిండి" పేరుతో ప్రజలను చిత్తు చెదరగొట్టే విధంగా డబ్బులు వసూలు చేయడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆర్థికంగా నల్లగజ్జి స్థితిలో ఉన్న కుటుంబాలు అప్పుల కోసం మరొకఅప్పు చేయాల్సిన పరిస్థితి వచ్చి అప్పుల బారిన పడుతున్నారని ఆయన వివరించారు.

ఒక్క వారం ఆలస్యం జరిగినా, ఈ మాఫియా సభ్యులు బాధితుల ఇళ్లకు వెళ్లి భయభ్రాంతులకు గురిచేయడం, బెదిరింపులు, కొన్నిసార్లు భౌతిక దాడులు కూడా చేయడంలో వెనుకాడటం లేదని ఆయన విమర్శించారు.

గతంలో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటి మైక్రోఫైనాన్స్ వేధింపులు ఆత్మహత్యలకు దారి తీసిన ఉదంతాలు ఉన్నాయని, మండలంలో కూడా అలాంటి దుస్థితులు మళ్లీ రాక ముందే ప్రభుత్వం మేల్కొనాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం "మొద్దు నిద్రలో" ఉన్నట్టుగా వ్యవహరించడం బాధాకరమని, వెంటనే మైక్రోఫైనాన్స్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని, అలాగే పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించి ఈ ముఠాలను అడ్డుకోవాలని లకావత్ నర్సింహ నాయక్ డిమాండ్ చేశారు.

## నిబద్ధతకు... నిలువుటద్దం...

- **ఏ.డి.ఈ ఎన్. వేణుగోపాల్**
- **ఏఈ నుండి ఏడిఈ గా పదోన్నతి ప్రజల పక్షపాతిగా పేరు తెచ్చుకున్న వేణుగోపాల్**

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

జేడీ మల్లమపల్లి విద్యుత్ శాఖ లో ఏ ఈ గా విధులు నిర్వహిస్తున్న ఎన్. వేణు గోపాల్ తాజాగా ములుగు సబ్ డివిజన్ ఏ డి ఈ గా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతి సందర్భంగా ములుగు సబ్ డివిజన్ పరిధిలోని ఉద్యోగులు స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ ములుగు సబ్ డివిజన్ పరిధిలోనే విద్యుత్ వినియోగదారులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించడానికి అంకితభావం తో పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు. వారి సేవాభావం, కృషి, విధి పట్ల నిద్ధతకు ఈ పదోన్నతి నిదర్శనం అని ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ములుగు సబ్ డివిజన్ కుటుంబం తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

# సిపిఎం తోనే గ్రామ అభివృద్ధి

- **సిపిఎం పసర సర్పంచ్ అభ్యర్థి రాజేష్ దేవేంద్ర కరారు...**
- **సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి**



**గోవిందరావుపేట, నవంబర్24, డి డి 9 వార్త**

నిరంతరం ప్రజలతో జీవించే ప్రజా నాయకుడు పసర సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి గొంది రాజేష్ దేవేంద్ర లను పసర గ్రామ ప్రజలు ఆదరించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం పార్టీ పసర గ్రామ విస్తృత స్థాయి సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ సిపిఎం పార్టీ తరపున పసర గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా గొంది రాజేష్ దేవేంద్ర లను ప్రకటించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించిందని ఆయన తెలిపారు. పసర గ్రామంలో గత 40 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడిందని ఆయన తెలిపారు. గత 30 సంవత్సరాలు సిపిఎం పార్టీ సర్పంచిగా గెలిచి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పాటుపడడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలో ప్రజల ఐక్యతను కాపాడిందని రైతులు కూలీల పక్షాన నిలబడిందని అన్నారు.నిరుపేదలకు ఇంటి స్థలాలు కావాలని,రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని,అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాంగ్రెస్ గ్రామపంచాయతీ పాలన పూర్తి అవినీతి మయం అయిందని పంచాయతీ నిధులు దుర్వినియోగమయ్యాయని ఆయన ఆరోపించారు. గ్రామ అభివృద్ధి కుంటుబడిందని పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్వీర్యం అయిందని వాటర్ ప్లాంట్ మూసివేశారని అన్నారు.గ్రామంలో అంతర్గత రోడ్లు అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ నాయకులు ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి పర్సంటేజ్ల కోసం పాకులాడుతున్నారని ఆరోపించారు.సిపిఎం పాలన ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటుందని ప్రజలకు ఏ కష్టం వచ్చినా సిపిఎం సర్పంచులు అందుబాటులో ఉంటారని అన్నారు. కాంగ్రెస్కు మరోసారి అధికారం అప్పజెప్తే గ్రామ అభివృద్ధి మరో 20 సంవత్సరాలు కుంటుపడుతుందని అన్నారు. గ్రామంలో కులాల మధ్య వైశ్యమ్యాలు పెరిగిపోయని తెలిపారు.ఇలాంటి వారికి ప్రజలు పాలన అప్పగించవద్దని అన్నారు. సిపిఎం పార్టీ అభ్యర్థి రాజేష్ దేవేంద్రను గెలిపించడం ద్వారా గ్రామ ప్రజలు తమ హక్కులు సాధించుకోవచ్చని పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెనుక కొట్టవచ్చని తెలిపారు. గ్రామంలో ప్రజల మధ్య సామరస్య ధోరణి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి ,పొదిల్ల చిట్టిబాబు జిల్లా కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, తీగల ఆగిరెడ్డి ,మండల కమిటీ సభ్యులు అంబాల మురళి , క్యాతం సూర్యనారాయణ, ముమ్మడి ఉపేంద్ర చారి,గ్రామ కమిటీ సభ్యులు రెడ్డి పురుషోత్తం రెడ్డి ,జుట్టబోయిన రమేష్,కందుల రాజేశ్వరి,మంచాల కవిత, శ్రీ రామోజు సువర్ణ ,యానాల ధర్మారెడ్డి, సప్పిడి ఆదిరెడ్డి,పల్లపు రాజు, బుర్ర శ్రీనివాస్,మన్సొజు బ్రహ్మచారి, ఐలయ్య,పాయం శారద, మచ్చ సువర్ణ, సంకినేని రాజేశ్వరి, చిన్నపల్లి అశోక్, కొమ్ము రాజు సరళ, సులోచన, బ్రహ్మచారి, ఎండి సిరాజ్,కళ్లెం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపుఅన్నివ ర్గాల నైతిక విజయం..!!

- జూబ్లీహిల్స్ ఓరవడి కాంగ్రేసు ఏజెన్సీలో పుంజుకుంది,,
- తిరుగులేని ఆధిఖ్యాన్నిచ్చిన అక్కడి ఓటర్ల రుణం తీరనిది
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ ముదిరాజ్,,



**ఏటూరునాగారంక్రైమ్,నవంబ ర్ (డి డి9 వార్త)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు కాంగ్రేసుకు తిరిగులేని ఆధిఖ్యాన్ని చ్చారు, కాంగ్రేసుపార్టీ సీనియర్ నాయకుడు బొల్లురమేష్ కుమార్ ముదిరాజ్ విలేకర్లతొ మాట్లాడు తు జూబ్లిహిల్స్ ఓరవడి ఏజెన్సీకి పాకిందన్నారు, ములుగుజిల్లాలో కాంగ్రేసు పుంజుకుందన్నారు, అక్క డిప్రజల రుణంతీరనిదన్నారు, రా ష్ట్రంలో బిసి కులాలలో ముదిరాజ్ .యాదవులు సంఖ్యా పరం గా అతి పెద్ద సామాజిక వర్గాలు మరియు మైనార్టీలు కలిసి కట్టుగా జూబ్లీ హిల్స్ లో నవీన యాదవ్ గెలుపు కోసం కృషి చేసారు రెడ్డి సామాజిక వర్గాలు వారి కులానికి సపోర్ట్ (కోమ టిరెడ్డి) చేసారు అయినా బిసి అభ్యర్థి ని వారి ఓట్లు ఒడించ లేకపోయారు ఇది రెడ్డి సామాజిక వర్గానికి గుణ పాఠం గా చెప్పాలి మనువాద పార్టీ అహంకారం తో బీసీలకు రాష్ట్ర అధ్య క్షులుగా నియమించక బ్రాహ్మణుడి కి ఇవ్వడం కూడా బిసిల ఆగ్రహం గాఉన్న సంగతి చెప్పక నే చెప్పారు డిపాజిట్ కూడా రాకుండా చేశారని గమనించాలి దళిత బహుజన మై నార్టీల ఐక్యత నవీన్ యాదవ్ గెలుపు నకు సంకేతం గా రమేష్ ముదిరాజ్ సూచించారు హర్షం వ్యక్తం చేశారు ఇక రానున్న కాలం బిసిల చైతన్యం తో ప్రజా స్వామ్యం వర్ధిల్లు తుంది ధన స్వామ్యం మరుగున పడుతుందని రమేష్ ముదిరాజ్ జ్యోస్యం చెప్పారు

# ఇసుక దోపిడీ తో కోట్లాది రూపాయలు దోచుకుంటూ, ఏజెన్సీ లోని ప్రధాన రహదారి ధ్వంసం చేస్తూ ఊరుకోం

- ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా, ప్రజల పక్షాన అభివృద్ధి చేసే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం... రేగా హెచ్చరిక

**దుమ్ముగూడెం(:DD9వార్త)**



సోమవారం మండలంలోని పర్ణశాల వద్ద ప్రధాన రహదారిపై BRS పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా.కాంతారావు గారి పిలుపు మేరకు ఇసుక లారీల దిగ్బంధం చేపట్టగా ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని ప్రసంగిస్తూ "నిత్యం వేలాది లారీలతో భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం నుండి కోట్లాది రూపాయల ఇసుకను దోపిడీ చేస్తూ కనీసం ప్రధాన రహదారి ధ్వంసమై,దుమ్ము దూళితో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్న,ప్రమాదా లు జరిగి ఎంతోమంది మృత్యువు పాలవు తున్నపాలక ప్రభుత్వం,మంత్రులు,స్థానిక MLA కనీసం పట్టించుకునే పాపాన పోవడం లేదని,దోచుకోవడం,దాచుకో వడమే తప్ప ప్రజా సంక్షేమం అభివృద్ధి ఆలోచనే లేకుండా పోయారని,BRS పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగే వరకు,ప్రధాన రహదారి నిర్మాణం పూర్తి చేసేంత వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హె చ్చరించారు.అబద్ధపు వాగ్దానాలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ పాలకులకు స్థానిక ఎన్ని కల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.అభి వృద్ధి చేస్తానని చెప్పి పార్టీ మారిన MLA తన వ్యక్తిగత అభివృద్ధి తప్ప,ప్రజల బాధ లుకానీ,రోడ్ల దుస్తితి కానీ కనిపించడం లేదని,తనను గెలిపించిన ప్రజలను వదిలి ఓడించడానికి ప్రయత్నించిన వాళ్ళతో జతగట్టి దోచుకుంటున్నాడని విమర్శిం చారు.గత KCR గారి పాలనలో అభివృ ద్ధికి నిధులు వరదలా వచ్చేవని,రేవంత్ రెడ్డి పాలనలో నిధుల, అభివృద్ధి అడ్రస్ లేకుండా పోయాయని,ఈ పోరాటం ప్రారంభం మాత్రమే అని భవిష్యత్ లో వేలాదిమంది తో జిల్లా రోడ్లన్నీ అభివృద్ధి చేసేంతవరకు దిగ్బంధం చేస్తామని హె చ్చరించారు.ఈ దిగ్బంధం కార్యక్రమం లో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇసుక లారీలను మాత్ర మే నిలిపి వేసి నిరసన తెలిపారు.ఈకార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జి మానే.రామకృష్ణ,డివిజన్ నాయకులు సాగి.శ్రీనివాసరాజు,చర్ల,దుమ్ముగూడెం భద్రాచలం మండల కన్వీనర్ లు కణితి రాముడు,దొడ్డి.తాతారావు, కో కన్వీనర్ లు Md జానీ పాషా,ఐనవోలు.పవన్ కు మార్,రేపక. పూర్ణ చందర్ రావు,మాజీ MPP రేసు.లక్ష్మీ,నాయకులు జోగా వెం కటరమణ,కొత్తూరు సీతారామారావు,బొ ల్లి వెంకట్రావు,భూక్యా చందు, సోడి జ్యోతి, మధుకూరి కీర్తి,దామర్ల శ్రీనివాసరావు, కొత్త మల్లేశ్వరావు, కణితి లక్ష్మణుడు, వాగే వెంకటేశ్వరరావు,గోసంగి కిరణ్,సరియం సీతారామ్, సోయం నరసింహారావు, వాగే కిట్టు, తంతరపల్లి వెంకటేశ్వరావు, అపన్న సుధాకర్, కొప్పుల సాగర్,, జిలకర గంగ రాజు,కాటిబోయిన శ్రీను, కుంజా ప్రసాద్, కుమారీకుంట సూర్య, బానోత్ నాగేశ్వర రావు,కొండ్రు నర్సింహారావు, మడకం భూపతిరావు, కృష్ణబాబు, పాల్గొన్నారు.

# కత్తెర్ల శ్రీకుందన కు నివాళులు అర్పించిన ఆవుల రాజేష్ యాదవ్

**డిడి9వార్త / రామగుండం నవంబర్ 24:**

న్యూస్ గోదావరిఖని సోమవారం రోజున ధర్మారం మండలం బోట్ల వన పర్తి గ్రామంలో కత్తర్ల లక్ష్మణ్ భూదేవి యాదవ్ కూతురు ఐదు రోజుల క్రితం మేనమామ వివాహానికి వెళ్లి వస్తుండ గా కాసులపల్లి శివారులో బైక్ స్కిడ్ అయి కింద పడటంతో శ్రీ కుందన అక్కడికక్కడే మృతి చెందడంజరిగిం ది .సోమవారం రోజున దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని శ్రీకుందన జ్ఞాపకాలను స్మరించుకుంటూ చిత్ర పటానికి,పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్ మాట్లాడుతూ. కుందన యాదవ్ కుటుంబాన్ని పరామర్శిం చి ధైర్యం చెప్పాడు . వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కొమ్ము కుమార్ యాదవ్, దాడి సది యాదవ్,సంధ నేని కొమురయ్య యాదవ్, కత్తెర్ల రాజేష్ యాదవ్, కుమార్ యాదవ్, కుటుంబ సభ్యులు కత్తర్లలక్ష్మణ్ యాదవ్ కుమార్ యాదవ్, లస్మ య్య ఓదెలు, ఐలయ్య దంపతులు కుటుంబ సభ్యులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

- ఓట్ల కోసమే చీరల పంపిణీ
- బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

స్థానిక సంస్థల ఎన్నికల ముందు మహిళలకు చీరలు పంచడం ఏంటని బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షు డు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడచి పండుగ సందర్భంలో కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మహిళల ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని, మండలంలో ఉన్న మహిళలందరూ కలిసి మహాలక్ష్మి కింద ఇస్తున్న 2500/ ఏమైనా యని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించాలని ఆయన కోరారు. 6 గ్యారంటీ ల పేరుతో 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్ర భుత్వాన్ని గ్రామ గ్రామాన నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధాలు చెప్పి స్థానిక సం స్థల్లో గెలవాలని చూస్తున్నారని తప్పుడు మాటలకు నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్స రాలు గడిచినా కూడా ఏ ఒక్క పథకం సక్ర మంగా అమలు కాలేదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. పదేండ్ల అభి వృద్ధికి, రెండు సంవత్సరాల విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీనీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరా రు.ఈ కార్యక్రమంలో ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, మండల ఉపా ధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, భూక్య అమర్ సింగ్, రాందాస్ దూడ బోయిన శ్రీనివాస్, గొర్రె రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా జరిగిన అందెశ్రీ సంస్మరణ సభ

- లోక కవిని యాది చేసుకున్న ములుగు జిల్లా కళాకారులు.
- సభా అధ్యక్షులుగా వ్యవహావరించిన గోల్కొండ బుచ్చన్న

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో:**

ములుగు జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన లోక కవి డాక్టర్ అందెశ్రీ సంస్మరణ సభ కార్యక్రమం విజయవంతంగా సాగింది. సభలో వివిధ సంఘాల నాయకులు ములుగు జిల్లా కళాకారులు అందెశ్రీ సాహిత్యా న్ని తన మాటలను గుర్తు చేసుకుంటూ పాటలతో పాటలతో నివాళి తెలియ జేశారు. జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న మా ట్లాడుతూ పశువుల కాపరిగా మొదలై ప్రపంచాన్ని చుట్టివచ్చిన లోకకవి ప్రస్తా నం అందరికీ ఆదర్శనీయం. జానపద, పల్లె, ఉద్యమ గీతాలతో పాటు రాష్ట్ర గీతం అందించిన మహాకవి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి అందెశ్రీ అనీ అన్నారు. ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ మా ట్లాడుతూ..విశ్వ కవి అంత్యక్రియలకు తన విలువైన సమయాన్ని వెచ్చించి ప్రత్యక్షంగా దగ్గరుండి జరిపించి యావత్తు దళిత సమాజం మరువలేని వ్యక్తి అయ్యారనీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి రుణపడి ఉంటుందని తెలియజేశారు.



# మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- **మెడికల్ క్యాంపు ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి.**
- **గ్రామాల అభివృద్ధికి ఐక్యత అవసరం.**
- **175 మహిళాలకు ఉచిత శిక్షణ ధృవీకరణ పత్రం, ఉచిత కుట్టు మిషన్ ల పంపిణీ.**
- **రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, గ్రామాల అభివృద్ధికి ఐక్యత అవసరమని, పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

సోమవారం ములుగు మండలం లోని జగ్గన్న పేట గ్రామం లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, లతో కలసి సిఎస్ఆర్ నిధులతో

రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రంను, ఉచిత వైద్య శిబిరంను ప్రారంభం, కోటక్ మహేంద్ర వారి సహకారం తో 175 మందికి ఉచిత శిక్షణ ధృవీకరణ పత్రం, ఉచిత కుట్టుమిషనులు, ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కురేందుల శంకర్, 8 మంది ఇతరులకు 9 యూనిట్లు పాడి గేదెలను (ఒక లక్ష నలుబై వేల రూపాయల సబ్సిడీ తో), ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

అనంతరం జంగాలపల్లి గ్రామం లో 20 కోట్ల నిధులతో జంగాలపల్లి నుండి గాంధీనగర్ రహదారి కి.టి . 0/0 నుండి 17/0, 19/524/030 వరకు రోడ్డు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, గ్రామాల అభివృద్ధికి ఐక్యత దోహదపడుతుందని, పాఠశాలల్లో ఏకరూప దుస్తులను కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి మహిళల ఆర్థిక అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, దానిలో భాగంగానే మొట్టమొదటగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం , మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులకు మహిళలనే యజమానులుగా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని పేర్కొన్నారు. భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భారతదేశానికి చేసిన కృషి పేద ప్రజలకు చేసిన సేవ సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని ఇందిరా మహిళ సంఘాలను ఏర్పాటు చేసి వారికి అనేక విధాలుగా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు.

ప్రతి గ్రామం అభివృద్ధి లో దూసుకు పోవాలంటే గ్రామ ప్రజలలో ఐక్యతగా ఉండాలని , గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశం ప్రగతి రథంలో ముందంజలో ఉంటుందని రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు.

జగ్గన్నపేట గ్రామంలోని ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలని సదుద్దేశంతో రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రంను ప్రారంభించడం జరిగిందని, మెడికల్ క్యాంప్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ములుగు ప్రాంత అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. 20 కోట్ల రూపాయల నిధులతో జంగాలపల్లి నుండి గాంధీనగర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. జంగాలపల్లి జంక్షన్ ను 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, 150 కోట్ల రూపాయలతో టూరిజం విలేజ్ ను, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ , నర్సింగ్ కాలేజ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, ఈ ప్రాంతం రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధి చెందుతుందని దీని ద్వారా వ్యాపార ఉపాధి రంగంగా ఎంతో ఉపయోగపడుతుందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భాల్లో కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు అందించే వడ్డీ లేని రుణాలు వారికి ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని అన్నారు. స్వయం ఉపాధి పై జీవనం సాగిస్తూ మరో నలుగురికి ఉపాధి కల్పిస్తున్న మహిళ స్ఫూర్తి కథలు గ్రామస్తులకు వివరించారు. ములుగు గ్రామానికి చెందిన ఒక మహిళ రోజు చేపలను విక్రయిస్తూ అర కొర సంపాదనతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ కుమారుడికి ఏదైనా ఉద్యోగం కల్పించాలని తరచూ కలెక్టర్ కార్యాలయానికి వచ్చేదని, ఆ మహిళాకు పది లక్షల రూపాయల ఫిష్ రిటైల్ యూనిట్ ను మంజూరు చేయగా, రామప్ప సరస్సు వద్ద చేపలను కొనుగోలు చేసి ఆ వెహికిల్ ద్వారా అనేక ప్రాంతాలలో చాపలతో చేసిన వివిధ రకాల చేపల వంటకాలను అమ్ముతూ రోజు ఎనిమిది వేల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకుంటుందని ఆ యూనిట్ ద్వారా తమ కుమారుడికి కూడా ఉపాధి అందుతుందని, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇలా అనేకమంది మహిళలు ఆ వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని చరిత్రను తిరగరాస్తు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, ఏ పి ఎం శ్రీనివాస్, రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, కోటక్ మహేంద్ర ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ముకరిది...సోకొకరిది!!

- **నాసిరకం ఇసుక మేడారంపను లకు పోయడం,,**
- **జంపన్నవాగు ఇసుకనాణ్యమై నది పోస్తె పైసలు మిగలవు,,**
- **ఖచర ఖచరాదైతె సగానికి సగం పైసలు మిగులుతాయి,,**
- **బహిరంగంగా ఇసుక రవాణా చేస్తుంది అందరికి తెల్సిందె,,**



**ఏటూరునాగారం క్రైం నవంబ ర్ 24 (డి డి 9 వార్త )**

సొమ్ముకరిది ,,సోకొకరిది అనెవిధంగా జాతర పనులకు ఇసుక మట్టిరవాణా చేస్తున్నారు నాసిరకం ఇసుకను చెట్లవద్దవాగుకాలువ లొ ఉండగా మిషన్లతొ తవ్వకాలు చేసిలారీల్లొ పనులవద్దకు తరలిస్తున్నారు చెత్త,చెదారం,కట్టెపుల్లలు ఉన్న అద్వాన్నపు ఇసుకను పనుల్లొ పోసి సోమ్ముచేసుకోవడం ఆనవాయితిగా మారుతుంది, బహిరంగంగానె ఈఇసుక వ్యవహారం నడుస్తుంది అధికారులు ఎవరుకుడ పట్టించుకోవడం పట్టుకోవడం చేస్తలేరంటె అందరికి తెలిసిన విషయంగానె ఉందంటున్నారు, అధికారులు ఇటు మైనింగు గాని రెవిన్యు అధికారులు కూడాచూసిచూడనట్లుగా నడుస్తుంది, జాతరలొ ఏ పనికి ఇసుక కావలసినా ఇక్కడికి రాండి అనెవిధంగా నడుస్తుంది ఇటువంటి ఇసుకను పనులకు వాడిచేతులు దులుపు కుంటున్నారు ,ఈ పనులు నాణ్యతగా ఉంటాయా అంటె అందరికి తెలసిన విషయమె కథా మున్నాళ్ల ముచ్చటగానె పనులు ఉంటాయి, ఎంతచెప్పినా అధికారులు,కాంట్రాక్టర్ల వ్యవహారం ఆ చందంగా ఉంటుంది, క్వాలిటి అధికారులు కూడచూడక పోవడం ఏమాత్రం బాగాలేదనె విధంగా ఉందంటున్నారు, ఉన్నతాదికారుల దృష్టికి పోలేదా? అంటె టిప్పర్లలొ ఇసుకపోతుంటె చూడటం లేదా అనెసందేహాలు వస్తున్నాయి, ఊరట్టంలొని తూముల వాగులొ మంచిక్వాలిటి ఇసుక ఉంది, చిలకల గుట్టవైపున కూడా ఉందికథా ఇలా నాసిరకం తరలించడం ఎందుకు? డబ్బులు మిగలాలంటె ఏదోకటి నడిపించి పనులు కానించడమె లక్షంగా చేస్తున్నారు, ఇప్పటికైనా ఇసుకరవాణా పై అధికారులు దృష్టిపెడితె ఇసుకదొంగలు బయట పడే అవకాశం ఉందంటున్నారు నాసిరకం ఇసుకను, మట్టిని రోడ్లపనులకు, గద్దెలపనులకు, సైడుకాల్వల పనులకు పోస్తున్నారని చూసినవాల్లు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అంటున్నారు,



# రామగుండం ఎమ్మెల్యే ని సన్మానించిన గుండేటి శంకర్

**డిడి9 వార్త , రామగుండం నవంబర్ 24:**

ఈరోజు క్యాంపు కార్యాలయంలో రెండవసారి పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కి పూలబోకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాకు సహకరించి రాబోయే రోజుల్లో గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో అదిక స్థానాలు సాధిస్తామని చెప్పడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం జిల్లా నాయకుడు గుండేటి శంకర్ కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గం నాయకుడు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ఇంత పక్షపాతమా..



- ఒక్కసారిగా వేడెక్కింనా బీసీ వర్గాలు
- ప్రతిసారీ చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- గ్రామీణ ప్రాంతాల్లో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ సర్పంచ్ స్థానాల్లో రిజర్వేషన్ లేకపోవడం వారికి రాజకీయంగా న్యాయమా అనే ప్రశ్నగా....?
- జిల్లాలో బీసీలకు ఒక్క సర్పంచ్ స్థానం కూడా కేటాయించకపోవడం తీవ్రమైన చర్చకు దారితీస్తూ ప్రజల్లో ఆవేదన...

**పినపాక / నవంబర్ డి డి 9 వార్త**

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు విడుదల కావడంతో జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ముఖ్యంగా బీసీ వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ వ్యవహారం పెద్ద వివాదంగా మారింది. ఎన్నికల సమయంలో బీసీలపట్ల అపారమైన ప్రేమ కలిగి ఉన్నామని ప్రతిసారీ చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, అదే 'ప్రేమ' కారణంగా ఈసారి భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీలకు కేటాయించకపోవడం జిల్లాలో తీవ్ర ప్రతిస్పందనకు దారి తీసింది.

ప్రభుత్వ వర్గాలు ఈ నిర్ణయాన్ని సమర్థించుకునే ప్రయత్నం చేస్తూ, బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తే ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్న ఆందోళనతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరణ ఇస్తున్నాయి. బీసీల ఆర్థిక స్థితిని పరిరక్షించాలనే 'సదుద్దేశంతో' సర్పంచ్ పదవులు కేటాయించలేదని చెప్పినా, ఇది ప్రజలకు, ముఖ్యంగా బీసీ వర్గాల వారికి ఏ మాత్రం అర్థం కావడం లేదు. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశమే లేకుండా చేయడం పరిరక్షణగా ఎలా పరిగణించాలి అని బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నారు.

**గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు స్థానాల్లో రిజర్వేషన్ లేకపోవడం వల్ల బీసీలకు నష్టమా ...?**

జిల్లో మొత్తం రిజర్వేషన్ జాబితాను పరిశీలించినప్పుడు బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ సర్పంచ్ స్థానాల్లో రిజర్వేషన్ లేకపోవడం వారికి రాజకీయంగా న్యాయమా అనే ప్రశ్న ప్రశ్నార్థకంగా మారింది. రాజకీయంగా ముందుకు రావాలనుకునే బీసీ యువత, మహిళలు ఈ నిర్ణయం వల్ల నిరుత్సాహానికి గురవుతున్నారని నాయకులు నిపుణులు అంటున్నారు.

బీసీ నేతలు, సంఘాలు ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. బీసీలపై ప్రేమ ఉందన్న పేరుతో వారిని రాజకీయ అవకాశాల నుండి దూరం పెట్టడం ఏ విధంగానూ అంగీకారయోగ్యం కాదని వివరిస్తున్నారు. ప్రతి వర్గానికీ శాసనబద్ధంగా అవకాశాలు ఇవ్వడం ప్రభుత్వపు బాధ్యత అని గుర్తుచేస్తున్నారు. బీసీలు ఆర్థికంగా నష్టపోతారన్న కారణం చూపడం అసలు సత్యానికి దూరమని, ఇది కేవలం బీసీ వర్గాలకు చెందిన రాజకీయ ప్రాధాన్యతను తగ్గించేందుకు చేసిన చర్యగా చూస్తున్నారు.

రాజకీయ విశ్లేషకులు కూడా ఈ నిర్ణయం భవిష్యత్ రాజకీయ సమీకరణలపై ప్రభావం చూపవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సమయంలో బీసీలను ఆకర్షించేందుకు వాగ్దానాలు చేసిన ప్రభుత్వం ఇప్పుడు రిజర్వేషన్లలో వారికి ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో బీసీ వర్గాల మనోభావాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.

ప్రస్తుతం జిల్లాలో బీసీ సంఘాలు, స్థానిక నాయకులు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునర్విమర్శించాలని కోరుతున్నారు. రిజర్వేషన్లలో బీసీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాజకీయంగా ముందుకు రావాలనుకునే బీసీలకు అవకాశాలు కల్పించడం ప్రజాస్వామ్యంలో కీలకమని వారు స్పష్టంగా చెబుతున్నారు.

ఈ వివాదం ఎటువంటి మార్పులకు దారితీస్తుందో చూడాలి కానీ, భద్రాద్రి జిల్లాలో బీసీలకు ఒక్క సర్పంచ్ స్థానం కూడా కేటాయించకపోవడం తీవ్రమైన చర్చకు దారితీస్తూ ప్రజల్లో ఆవేదన వ్యక్తం అవుతుంది.

## ఏ కష్టం వచ్చినా మీ ఇంటి బిడ్డగా ముందుంటా...

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- అనసూర్యమ్మ కి నివాళి అర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక,నవంబర్ 24 డి డి 9 వార్త**

పినపాక మండలం దుగినేపల్లి గ్రామం రెడ్డిగూడెం నివాసి అయిన యగమాటి అనసూర్యమ్మ(86) ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు.ఈ క్రమంలో సోమవారం ఉదయం 6 గంటలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు దుగినేపల్లి గ్రామం రెడ్డిగూడెంలో మృతురాలు ఇంటికి వెళ్లి వారి కుమారులైన యగమాటి నారాయణరెడ్డి, యగమాటి వెంకట్ రెడ్డి,యగమాటి సోమిరెడ్డి లను పరామర్శించారు.ఏ కష్టం వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని,అన్నివేళల అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం రెడ్డిగూడెం గ్రామస్తులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముచ్చటించారు.స్థానికంగా ఉన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.రెడ్డిగూడెం గ్రామానికి మొట్టమొదటిగా మంచినీటి సౌకర్యం కోసం బావిని మంజూరు చేసింది మీరేనని(ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు),అప్పటినుండి ఇప్పటివరకు కూడా రెడ్డిగూడెం గ్రామానికి మంచినీరు సమృద్ధిగా లభిస్తుందని గ్రామస్తులు గతాన్ని గుర్తుచేసుకున్నారు.అర్హులైన లబ్ధిదారులు అందరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం గారు,కొర్స బాలకృష్ణ గారు ,పేరం వెంకటేశ్వర్లు గారు, దాట్ల రాజేష్ రాజు గారు, సురేష్ రాజు గారు,దుగినేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు యగమాటి సాగర్ రెడ్డి,సుంకరి రమణయ్య, కేశర్జున్ రావు, చంద్రమౌళి,పూజారి నవీన్, బరపాటి శివాజీ,బిళ్ళం సాంబశివరావు ,కేత ప్రసాద్,సున్నం హనుమంత రావు గారు, రెడ్డిగూడెం గ్రామస్తులైన నేవూరి యాదిరెడ్డి,అండెం బుచ్చిరెడ్డి,యగమాటి రాజేంద్ర ప్రభాకర్ రెడ్డి, జమ్ముల రవీందర్ రెడ్డి,అండెం విజయకుమార్ రెడ్డి,జమ్ముల రంగారెడ్డి, జమ్ముల సత్తిరెడ్డి, అండెం కృష్ణరెడ్డి,నేవూరి కర్ణాకర్ రెడ్డి, రామారావు, అండెం నర్సిరెడ్డి, లింగాల వెంకట్ రెడ్డి, వడ్లకొండ సోమిరెడ్డి, నాగిరెడ్డి, బోరెడ్డి ప్రతాపరెడ్డి, రామూర్తి, సాలయ్య,సోమనర్సయ్య, తదితరులు ఉన్నారు...



## ఇందిరమ్మ ఇళ్ల సామాగ్రి ధరలు తగ్గించాలని డిమాండ్...!

- జిఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీకి మణుగూరులో స్థలం కేటాయించాలని వినతి.
- ఐటిడిపిఓకు వినతిపత్రాలు అందజేసిన మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ...



**పినపాక / నవంబర్ 24 డి డి 9 వార్త :**

పినపాక ఏజెన్సీ ప్రాంతం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల కోసం అవసరమైన నిర్మాణ సామాగ్రిని లబ్ధిదారులకు సరసమైన ధరలకు అందించాలని కోరుతూ మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ సోమవారం జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఐటిడిపిఓ బి. రాహుల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సామాగ్రి అధిక ధరల కారణంగా నిలిచిపోయినట్లు తెలిపారు. సిమెంట్, ఇసుక, ఇనుము వంటి నిర్మాణ సామాగ్రి ధరలు భారీగా పెరగడంతో గిరిజన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుర్గ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ అవసరాలను తక్కువ ధరలకు లేదా సబ్సిడీ ధరలకు అందిస్తే వేలాది గిరిజన కుటుంబాలు లబ్ధి పొందుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. లబ్ధిదారుల సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని herself అభ్యర్థించినట్లు తెలిపారు. అదే విధంగా, గిరిజన విద్యార్థుల శ్రేయస్సు కోసం జిఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీకి మణుగూరు మండలంలో స్థలం కేటాయించాలని మరో వినతిపత్రం కూడా పి.ఓ. బి. రాహుల్‌కు సమర్పించారు PO గారు స్థలం విషయమై మణుగూరు తహశీల్దార్ గారికి వ్రాశారు ఈ రెండు అంశాలపై పి.ఓ. రాహుల్ సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# కార్మికుల భీమా పెంపు

- గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రికొత్తగూడెం బ్యూరో, నవంబర్ 24, డిడి9 వార్త**

జిల్లాలో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన భీమా పెంపు వివరణలను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి కార్యాలయం లో కార్మికుల భీమా పెంపు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల భద్రతను బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు అనుకోని మరణాల సమయంలో కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించే దిశగా భీమా మొత్తం పెంపు ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం సమాజ మరణ భీమాను రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలకు, ప్రమాద మరణ భీమాను రూ.6 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 16.50 లక్షల కార్మికులు లబ్ధి పొందనున్నారని వివరించారు. భీమా ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి అందుబాటులో ఉండేందుకు కార్మిక శాఖ, బీమా సంస్థలు మరియు బోర్డులు సమన్వయంతో వేగంగా సేవలను అందించాలని అధికారులకు సూచించారు. భీమా క్లెయిమ్ విధానం, అవసరమైన పత్రాలు, అర్హతలు, టోల్‌ఫ్రీ నంబర్లు వంటి సమాచారాన్ని గ్రామ స్థాయి వరకు విస్తృతంగా చేరేందుకు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. కార్మిక కుటుంబాలు ఏ కష్టకాలంలోనైనా ఆర్థికంగా కూలిపోకుండా రక్షించేందుకు ఈ భీమా పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల సాధన సభ పోస్టర్ ఆవిష్కరణ

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**



28 న అంబేద్కర్ భవన్ హనుమకొండలో ప్రభుత్వ ఉద్యోగుల మరియు పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్ అధ్యక్షతన జరగబోయే సమావేశానికి అందరూ ఉద్యోగులు తప్పనిసరిగా హాజరై సభను విజవంతం చెయ్యాలని ఈ రోజు జిల్లా భవన్ ములుగులో అన్ని డిపార్ట్మెంట్ శాఖల ఉద్యోగులు మరియు పెన్షనర్స్ ఉద్యోగులు జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు పోలు రాజు సమక్షం లొ ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి వచ్చిన అమ్మకొండ జిల్లా టి ఎన్జీ ఓ అధ్యక్షులు ఆకుల రాజేందర్ గారు వరంగల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవికుమార్ ఈ కార్యక్రమం లొ ఉద్యోగుల సమస్యల సాధన సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చెయ్యడము జరిగినది. ఈ సందర్బంగా ఉద్యోగుల యొక్క సమస్యలు చాలా కాలము నుండి పెండింగ్ ఉన్న వాటిలో ముఖ్యముగా 2023 నుండి పిఆర్సి 5 డీ ఏ లు పెండింగ్ఈ హెచ్ ఎస్ అమలు చేయకపోవడం, సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ ని అమలుపర్చకపోవడం పంచాయతీ కార్యదర్శుల, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మరియు అంగన్వాడీ ఉద్యోగుల సమస్య లు మొదలగునవి ఏన్నో సమస్యలు ప్రభుత్వం పరిష్కరించక పోవడము వలన ఈ రోజు ఉద్యోగులు అందరూ కలిసి సమస్యలను సాధించుకొనుటకు పోరాటాల స్ఫూర్తి తో ఉద్యోగుల సమస్యల సాధన సభ ను తేదీ.28 శుక్రవారం రోజున అంబేద్కర్ భవన్ హనుమకొండలో ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణు గోపాల్, భూపాల పల్లి జిల్లా కార్యదర్శి దశరధ రామారావు, రాష్ట్ర భాద్యులు రాము నాయక్, బింగి సురేష్,లక్ష్మి ప్రసాద్, పుల్లూరు వేణు గోపాల్, ,అసోసియేటు అధ్యక్షులు ఉదయ్ కుమార్ రెడ్డి, ప్రదీప్, సరిత, సునీత ముఫీన్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య లాల్ నాయక్ సాదిక్, శ్రీవాణి, జయసింత గుగులోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బండ్ల సూర్యానికి నివాళి

**మణుగూరు.నవంబర్24, (డిడి9వార్త )**

మణుగూరు మండల, అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల సూర్యనారాయణ @ సూర్యం గారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఈరోజు ఉదయం కీర్తిశేషులు అయినారు. వారి పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన... కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, పోలమూరు రాజు, ఎస్.గణేష్ రెడ్డి, మండల నాయకులు గాండ్ల సురేష్, బత్తుల శ్రీనివాస్, డాక్టర్ కళ్యాణ్, మహిళా నాయకురాలు బత్తుల సుజాత, మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె రహీం పాషా తదితరులు పాల్గొన్నారు...






# రేపు వడ్డీ లేని రుణాల పంపిణీ..

- **స్వయం సహాయక సంఘాలకు 304 కోట్ల రుణాలు**
- **కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, డీడీ9 వార్త**

బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, సమగ్ర సమన్వయంతో ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు విక్రమార్క మల్లు కలెక్టర్లను ఆదేశించారు. మొత్తం 3.50 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 304 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారని, ముందస్తుగా సమాచారం అందించి సమన్వయాన్ని బలోపేతం చేయాలని చీఫ్ సెక్రటరీ రామ కృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌కు సూచించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల పథకాన్ని విస్మరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆర్థిక సాధికారత కోసం ఈ పథకాన్ని మరోసారి విస్తృతంగా పునరుద్ధరించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రెండు, మూడు విడతలుగా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ చేసినట్లు, రేపు మరోసారి పెద్ద ఎత్తున ఈ రుణాలను అందించనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్లు అత్యంత విజయవంతంగా నిర్వహించారని ప్రశంసిస్తూ, నాణ్యమైన చీరలను అందుకున్న మహిళలు వ్యక్తపరిచిన ఆనందాన్ని గుర్తు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలను అత్యంత శ్రద్ధతో, సమయపాలనతో, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలకు ఈ రుణాల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య కార్యక్రమంగా ఉన్నందున ఏ శాఖ ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని తక్షణం పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలం, ప్రతి గ్రామానికి చీరలు వేగంగా చేరేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిస్థితి పై నిర్మాణంలో ఉన్నవి, పూర్తైనవి, కేటాయించినవి, పూర్తి వివరాలతో నివేదికలను వెంటనే సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఈ ఇండ్ల కేటాయింపులు పేదలు, నిజంగా అవసరం ఉన్న నిరుపేద కుటుంబాలకు మాత్రమే అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 24, డిడి 9 వార్త**

పోక్సో కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 1,000 రూపాయల జరిమానాను విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (పోక్సో స్పెషల్ జడ్జి,అదనపు ఇంచార్జి) ఎస్. సరిత సోమవారం తీర్పును వెలువరించారు. బూర్గంపాడు మండలం, సారపాక గాంధీనగర్ కు చెందిన మైనర్ అమ్మాయిపై అదే గ్రామానికి చెందిన కల్తీ వెంకటేశ్వర్లు అను వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడినట్లు 2020 డిసెంబర్ 12వ తేదీన ఫిర్యాదు అందుకున్న బూర్గంపాడు స్టేషన్ హౌస్ అధికారి బి.బాలకృష్ణ కేసు నమోదు చేశారు. ఇట్టి కేసులో విచారణాధికారిగా అప్పటి సబ్ డివిజన్ పోలీస్ అధికారి కేఆర్కే ప్రసాదరావు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో మొత్తం 10 మంది సాక్షులను విచారించిన పిదప నిందితుడు కల్తీ వెంకటేశ్వర్లుపై నేరం రుజువు కాగా ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల మూడు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవిడి లక్ష్మీ,కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి.రాఘవయ్య, లైజన్ అధికారి ఎస్.వీరభద్రం,కోర్టు డ్యూటీ అధికారి మహమ్మద్ అక్రమ్ లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# సీనియర్ ను మేటు గా నియమించాలని కలెక్టర్ కు వినతి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామం మా యొక్క గ్రామంలో ఉపాధి హామీ పథకంలో చదువుకున్న నిరుద్యోగులైన కామ అశోక్, ఆగే రాజు, నునవత్ పృథ్వీరాజ్, కామ కృష్ణమూర్తి, ఉప్పునుతుల మహేందర్, చిన్నాల రాజు క్రమం తప్పకుండా కూలీలుగా పనిచేయుచున్నారు మరియు గతంలో వీరికి మీట్లుగా పనిచేసిన అనుభవం ఉంది. కానీ అసలు కూలీ పని చేయకుండా ఉపాధి హామీ పథకం యొక్క విధివిధానాలు తెలియని వ్యక్తికి సీనియర్ మేట్ అవకాశం కల్పించినారు. ఇలా అనుభవం లేని వ్యక్తికి సీనియర్ మేటు అవకాశం ఇవ్వడం వలన ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరిగే అవకాశం ఉంది. ఇట్టి విషయంపై గతంలో మేము 80 మంది గ్రామస్తుల సంతకాలు చేసిన పత్రము జాతపరచి పంచాయతీ కార్యదర్శికి మరియు ఎంపీడీవోకి రాతపూర్వకంగా దరఖాస్తు ఇచ్చినాము. కానీ వారి నుండి ఎలాంటి స్పందన రాలేదు. ఏలాంటి గ్రామసభ గాని తీర్మానం గాని లేకుండా పంచాయతీ సెక్రెటరీ సీనియర్ మేటుగా పవన్ కళ్యాణ్ ని తీసుకోవడం జరిగింది. కావున అర్హులమైన మాకు అవకాశం కల్పించాలని ప్రజావానిలో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.






## 'ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**
ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యలు 17, గృహ నిర్మాణ శాఖకు 11, పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 03, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.




## మహిళ సాధికారతే మా లక్ష్యం

**చర్ల, నవంబర్ 24 (డిడి 9 వార్త )**
తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్హులైన ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు అందజేయాలనే లక్ష్యంతో 'ఇందిరా మహిళా శక్తి' కార్యక్రమాన్ని సోమవారం చర్ల లోని ఎంపీడీవో ఆఫీస్ ప్రక్కన ఉన్న రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(డీఆర్డీఏ) ఆధ్వర్యంలో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వ పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేద మహిళలకు మన రాష్ట్రంలోని చేనేత కార్మికులు స్వయంగా నేసిన చీరలను అందించడం శుభపరిణామమని కొనియాడారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అనేక మంచి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఏపీఎం లక్ష్మీ దుర్గ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ పరుచూరి రవికుమార్, పలు మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, మండల నాయకులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

- **కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుంది.**

**వాజేడు, నవంబర్ 24 (డీడీ9 వార్త):**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ — "కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అండగా నిలుస్తోంది. మహిళలను లక్షాధికారులను చేసే దిశగా కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వంటి అనేక పథకాలు ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళకు ఉచిత చీరల పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ సంఘాల ద్వారా ఈ చీరల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని అన్నారు. తదనంతరం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పూణ రాంబాబు, ఎంపీవో శ్రీకాంత్, ఏపీఎం సతీష్,సీసీ మళ్ళీశ్వరి వెంకటలక్ష్మి,మండల సమాఖ్య అధ్యక్షురాలు పావని పాల్గొన్నారు.






## ఏసీబీ వలలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్

- **చాకచక్యంగా వెంటాడి రోడ్డు పై పట్టుకున్న**
- **ఏసీబీ డీఎస్పీ వై.రమేష్**

**మధిర,నవంబరు 24,(డీడీ9 వార్త):**
మధిర లో ఓ భవన కార్మికుడు చనిపోతే అతని పేరు మీద వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు లక్ష 30 వేల రూపాయల బిల్లు పాస్ చేసేందుకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్ రూ 15 వేల లంచం డిమాండ్ చేశాడు. మృతుడి భార్య నుండి సోమవారం 15 వేల లంచం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె చందర్ తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పి వై.రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సంధర్బంగా ఏసిబి డిఎస్పి వై.రమేష్ మాట్లాడుతు ఎవరైనా అధికారులు లంచం అడిగితే తమకు సమాచారం అందించాలాన్నారు.



## రెండు కోట్లతో రాజీవ్ గాంధీ మహిళా భవన్ శంకుస్థాపన

- **రాజీవ్ గాంధీ మహిళా భవన్‌కు రూ.2 కోట్లు**
- **797 సంఘాల 8,220 మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ**
- **రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**అంతర్గాం పాలకుర్తి, నవంబర్ 24 (డీడీ9 వార్త):**
పెద్దపల్లి జిల్లాఅంతర్గాం మండలం మండల కేంద్రంలో కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీతో పాటు, రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ మహిళా భవన్‌కు రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శంకుస్థాపన చేశారు. అలాగే ఆకె నపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతను లక్ష్యంగా పెట్టుకుని ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేపట్టిందని చెప్పారు. మండల కేంద్రంలో ఉన్న 797 మహిళా సంఘాలకు చెందిన 8,220 మహిళలకు చీరలు, ఆకన పెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేయడం జరిగిందని వెల్లడించారు. తెలంగాణలో ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.మహిళల గౌరవం కాపాడే లక్ష్యంతో నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని, గత ప్రభుత్వం నాసిరకం చీరలు ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. మహిళల అభివృద్ధి కోసం వడ్డీలేని రుణాలు, పెట్రోల్ బంకులు, బస్సులు, పాడి పరిశ్రమలు, మహిళా శక్తి క్యాంటీన్లు, వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదరణ ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. జిల్లాలోని ప్రతి మహిళకు చీరలు కలెక్టర్ పర్యవేక్షణలో పంపిణీ అవుతాయని భరోసా ఇచ్చారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం వెనుకడుగు వేయదని చెప్పారు. ప్రజలు, మహిళలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకుని అభివృద్ధి సాధించాలన్నారు.ఈ కార్యక్రమం లో మనాలి ఠాగూర్, అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్, ఎంపీఓ బైరి వేణుమాధవ్, మండల అధ్యక్షుడు పెండ్రు హనుమాన్ రెడ్డి, జిల్లా ఓబిసి బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, కోఆర్డినేటర్ గాదె సుధాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ మెహరాజ్ ఉద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితర నాయకులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.






# భద్రతా వలయంలో మేడారం!!

- గద్దెలకు ఎటు 20 కే ఎం పరిది లో భద్రతా,,
- జాతర పరిది గ్రామాల్లో కొత్త ఎస్పీ బైకుపై సుడిగాలి పర్యటన,,
- జాతర జరిగే విధం ఆదివాసి సంప్రదాయం, దేవతల పండుగ,,
- ఊరట్టం,కాల్వపెల్లి, నార్లాపు రం చింతలు,,పడిగాపురం,లో
- ఎస్పి వెంట పోలీసు బలగాలు పర్యటించె,,

**తాడ్వాయి /ఏటూరునాగారం క్రైం నవంబ ర్ 24 (డి డి 9వార్త)**

మహజాతరకు ఓ భద్రతా వలయం ఉంటుంది, కట్టుదిట్టమైన పోలీసులు కమాండ్ కంట్రోల్ రూంనుంచి నిఘానేత్రం ఏర్పాటుచేస్తారు. భక్తులకు అభద్రతాభావం లేకుండా నిర్భయంగా దేవతల దర్సనం కలిగేవిధంగా పోలీసు అధికారులు పనిచేస్తారు, దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు, అనంతరం గద్దెలపరిసరాలలో పరశీలించారు, పనులను తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వివరించారు, జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పి రావడమె మేడారాన్ని సందర్సించడం ప్రాదన్యతను సంతరించుకుంది పోలీసు అధికారులు, ఎండొామెంట్ అధికారులు, పుజారులు ఎస్పికి ఘనస్వాగతం పలికారు,

**బైకుపై ఎస్పి గ్రామాలలో పర్యటన,,!!**

జాతరపరిదిలోని గ్రామాలకు కొత్త ఎస్పి పర్యటించారు, ఊరట్టంనుంచి కాల్వపెల్లికి అడవి గుండా భక్తులు వచ్చెందుకు నిర్మిస్తున్నరోడ్డు పనులను పరశీలించారు, అక్కడి నుంచి కన్నెపెల్లికి వచ్చెరోడ్డును పరశీలించారు, నార్లాపురం చింతలక్రాస్ ను సందర్సించి భక్తులు ఇచ్చిన పరిది దాటి ఉంటారని తెలిపారు, పస్రానుంచి వాహనాలలో ప్రవేటుగా వచ్చెభక్తులు పుల్ రద్దిబాగా ఉంటారు ట్రాఫిక్ జామ్ అవుతుంది, రోడ్ పార్టిబలగాలు, మొబైల్ పార్టి గస్తీ ఉంటుందని ఎస్పికి తెలిపారు, అడవిగ్రామాల ద్వారా మేడారం దర్సనానికి వేలాదిగా వస్తారన్నారు,



**పార్కింగు ప్రాంతాలను పరశీలించారు,,?**

జాతరకు వాహనాలలో వచ్చే భక్తులను అదుపుచేసి వాహనాలను ఆ పార్కింగులోకి వాహనాలను నిలుపుదల చేపిస్తారు, అక్కడినుంచి భక్తులను ఆటోలలో గద్దెలను చేర్చేవిధంగా చర్యలు చేపట్టుతారన్నారు మొదటిసారి అయినందున విషయంను ఖచ్చితంగా తెలుపారు, ఈవిషయమె కష్టంగా ఉంటుందని తెలుపారు, మొబైల్ బృందం, బారీకేడ్లు ఏర్పాటు చేసినప్పటికి భద్రతా బాగా ఏర్పాటు చేస్తెనె సరిపోతుంది, నార్లాపురం, వెంగ్లాపురం, చింతలక్రాస్,ఊరట్టం స్తూపం ఈ ఏరియాల్లో భక్తుల ప్లోటింగు ఉంటుందని ఎస్పీదృష్టికి తెచ్చారు,

**కమాండ్ కంట్రోల్ ద్వారనె నిఘానేత్రం,,!!**

జాతర నిర్వహన అంతా కమాండ్ కంట్రోల్ రూం ద్వారానె పరశీలన ఉంటుందని తెలిపారు, జాతర ఏరియాకు ఎటు 20 కిలొమిటర్లపరిది నుంచి సమాచారం కమాండ్ కంట్రోల్ రూంకు చేరుతుందని తెలిపారు. ఈసారీ కొత్త తరహాలో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు, ఎస్పి వెంబడి డి ఎస్పి,రవీందర్ ,ఏటూరునాగారం ఎ ఎస్పి ,పస్రా సి ఐ దయాకర్ ,ఏటూరునాగారం సి ఐ ,పోలిసీసు సిబ్బంది తదితరులు



# సమాజ సేవకు గుర్తింపుగా అంతోటికి ఘన సన్మానం

- ఘనంగా సన్మానించిన జూనియర్ కళాశాల అధ్యాపకులు
- సేవా భావంతో ముందుకు సాగుతున్న అంతోటి వెంకటేశ్వర్లు కుటుంబం

**బోనకల్,నవంబర్ 24,(డీడీ9 వార్త):**

మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో బోనకల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు అంతోటి వెంకటేశ్వర్లు ను ఘన సన్మానం చేశారు.సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ అంతోటి వెంకటేశ్వర్లు కుటుంబం సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, అంతోటి కుటుంబ సహకారంతో అనేక కుటుంబాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు.మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ ప్రతినిధులు అంతోటి శివకృష్ణ తండ్రి అంతోటి వెంకటేశ్వర్లును అభినందిస్తూ,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది స్వేరోస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం

- భద్రాచలంలో 'ఓపెన్ జిమ్‌లు' ప్రారంభం
- మనసు, శరీర ప్రశాంతతకు ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగకరం -- ఐటీడీఏ పీఓ బి. రాహుల్, ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, నవంబర్ 24 (డిడి9 వార్త):**

రోజువారీ పనులతో శారీరకంగా, మానసికంగా అలసిపోయే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ప్రజలకు ఉపశమనం,ప్రశాంతత చేకూర్చడానికి 'ఓపెన్ జిమ్‌లు' ఎంతగానో ఉపయోగపడతాయని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం భద్రాచలం పట్టణంలో రెండు కీలక ప్రాంతాలలో ఈ ఓపెన్ జిమ్‌లను వారు ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మరియు ఎంపీడీవో ఆఫీస్ వెనుక ఉన్న ప్రకృతి వనంలో ఈ నూతన జిమ్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేయడం వలన శరీరం, మనసుతో పాటు మెదడుకు కూడా ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. అలాగే, ఇది ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజలు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని వారు సూచించారు. అంతేకాకుండా, ప్రతిరోజు తీసుకునే ఆహార నియమాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి, సమతుల్య ఆహారం తీసుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు దరిచేరవని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన కూరగాయల ధరలు..

- కొండెక్కిన కోడిగుడ్డు..
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలు...

**మణుగూరు.నవంబర్24 డిడి 9వార్త**

కూరగాయల ధరలు సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. రిటైల్ మార్కెట్లో అయినా,వారాంతపు సంతల్లో కూడా ఏ కూరగాయ అయినా కే జి 80రూపాయలు నుండి 120 రూపాయల వరకూ ధర పలుకుతుంది. తోటకూర,పాలకూర,మెంతికూర మొదలగు ఆకుకూరల ధరలను కూడా అమాంతం పెంచేశారు.బీరకాయ, బెండకాయ,చిక్కుడు, వంకాయలు రేట్లు గత రెండు నెలలతో పోలిస్తే డబుల్ అయ్యాయి. నిన్న మొన్నటి వరకూ కే జి 20 రూపాయల నుండి 40 రూపాయల మధ్య లభించిన టమాటా ధరలు ఇప్పుడు కొండెక్కి కూర్చునాయి. దీంతో మార్కెట్లో టమాటా రేటు చూసి సామాన్యులు నోరెళ్ళబెడుతున్నారు ఇక కూరగాయల రేట్లు అలా ఉంచితే కనీసం కోడిగుడ్డు కూడా తినే అవకాశం లేకుండా పోయిందని సామాన్య, మధ్య తరగతి ప్రజలు వాపోతున్నారు. గత నెల వరకు 6 రూపాయలు ఉన్నగుడ్డు ధర అమాంతం 8 రూపాయలు దాటి పోవడంతో ప్రజలు కొనడానికి వెనుకంజ వేస్తున్నారు. ఈ ధరలు ఇలానే ఉంటే రాబోయే రోజుల్లో సంపాదించిన రోజువారి సంపాదన కూరగాయలు కొనడానికే సరిపోతుందని మిగతా అవసరాలు ఎలా అని రోజువారీ పనులు చేసుకుని బ్రతికే సామాన్య ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భారీగా పెరిగిన ధరలను నియంత్రించి సామాన్యులకు అందుబాటు లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





# పంట అవశేషాలు తగలబెట్ట వద్దు

- సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ చంద్ర

**బోనకల్,నవంబరు 24,(డీడీ 9వార్త):**

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో రైతులకు పంట అవశేషాలు తగలబెట్టవద్దని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ చంద్ర అవగాహన కల్పించడం జరిగింది.భూముల్లో మేలు చేసే సూక్ష్మ క్రిములు లక్షల సంఖ్య లో ఉంటాయని,అవి ఉండటం వలన భూమిలో సేంద్రీయ పదార్థం ఏర్పడుతుందని ఒకవేళ భూముల్లో అవశేషాలు తగలబెట్టినట్లయితే సూక్ష్మ జీవులు చనిపోయి భూమి నిస్సారం అవుతుందని తెలిపారు.రైతులు రోటావేటర్ ద్వారా అవశేషాలు కలియ దున్ని నీరు పెట్టి,సూపర్ ఫాస్పేట్ చల్లితే అవశేషాలు మురిగి ఎరువు తయారవుతుందని తెలిపారు.రైతు అవసరం అయినంత మాత్రమే ఎరువులు వాడాలని సూచించారు.ఈ సమావేశంలో ఏఈఓలు హుస్సేన్,హరికృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దేవి ప్రసన్న శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ వినోద్

**భద్రాచలం , నవంబర్ 24, (డిడి9 వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తోట దేవి ప్రసన్నకు భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మార్కెట్ వినోద్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెంలో సోమవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కష్టపడిన నాయకులను గుర్తించి, కీలక స్థానాన్ని ఇవ్వడం పార్టీ ఎదుగుదలకు సూచిక అని అభిప్రాయపడ్డారు. జిల్లాలో మహిళా నాయకత్వానికి ఇది ప్రోత్సాహకర పరిణామమని, గ్రామీణ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి దేవి ప్రసన్న నాయకత్వం తోడ్పడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలంలోని యువకులు, స్థానిక కాంగ్రెస్ నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోదావరిఖని ఏసీపీ కార్యాలయం, 1 టౌన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన నూతన డీసీపీ రామ్ రెడ్డి

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 24 (డిడి9 వార్త):**

పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్‌లో శాంతి భద్రత పరిస్థితులు, నేర నియంత్రణ, ప్రజా సేవల అమలు వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఇటీవల బాధ్యతలు చేపట్టిన నూతన డీసీపీ భూక్యా రామ్ రెడ్డి శనివారం ఏసీపీ కార్యాలయం మరియు గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.

స్టేషన్ ప్రాంగణం, రిసెప్షన్ సెంటర్, రికార్డులు పరిశీలించిన డీసీపీ, స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, పారదర్శకతకి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం, భరోసా పెంపొందే విధంగా సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల గణాంకాలు, సమస్యాత్మక ప్రాంతాలు, సెక్టార్ల వారీగా ఎస్ఐల పనితీరు, రౌడీ షీటర్ల ప్రవర్తన, అనుమానితుల కదలికలపై విపులంగా సమాచారం తీసుకున్నారు. గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల కొనుగోలు-అమ్మకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిరంతర చర్యలు తీసుకోవాలని స్టేషన్ అధికారులకు ఆదేశించారు. పట్టణంలో విజిబుల్ పోలీసింగ్‌ను పెంచేందుకు రాత్రి-పగలు నిరంతర పహారా నిర్వహించాల్సిన అవసరాన్ని డీసీపీ రామ్ రెడ్డి స్పష్టం చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారినైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్శనలో ఏసీపీ మడత రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐలు భీమేష్, రమేష్, అనూష పాల్గొన్నారు.




## ఎరువుల పంపిణీ పై అక్రమాలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం: మాదినేని వీరభద్రరావు

- **గ్రామంలో పెరిగిపోతున్న అరాచకాలు,**
- **దౌర్జన్యాలు,గుండా గిరి**
- **విలేకరుల సమావేశంలో సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు**





**బోనకల్,నవంబర్ 24,(డీడీ9 వార్త):**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోవిందాపురం ఎల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలు,గూండాగిరి పెరిగిపోయిందని లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు,సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని వీరభద్రరావు,గోవిందాపురం ఎల్ మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత,కన్నెపోగు జయరాజు, నాగేశ్వరరావు తెలిపారు.స్థానిక సిపిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం సొసైటీ కార్యాలయంలో రైతులకు ఎరువులు పంపిణీ జరుగుతుందని తెలిపారు.ఎంతో ప్రశాంతంగా రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు పంపిణీ జరుగుతుండగా కాంగ్రెస్ నాయకులు పథకం ప్రకారం ఘర్షణలు సృష్టించారని తెలిపారు.ఇందులో ప్రధానంగా ఉమ్మనేని రమేష్,అతని తండ్రి ఉమ్మనేని బాబు సిపిఎం కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వర హత్య కేసులో నిందితులుగా ఉన్నారని తెలిపారు.ఉమ్మనేని రమేష్ పలు చైన్ దొంగతనాల కేసులో జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు. సాదం కొండలరావు,ఆదూరి మనోజ్ (పిటి) ఎర్రబోయిన నాగేశ్వరరావు,హత్య కేసులో నిందితుడని తెలిపారు. సాదం కొండలరావు గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఎర్రబోయిన సింహాద్రికి లోన్ ఇప్పిస్తానని చెప్పి పాస్ బుక్ తీసుకొని ఆ భూమిని వేరే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించాడని తెలిపారు.ఆ భూమి మీద రైతుకు రెండు లక్షల ఇచ్చి, కొండలరావు రూ.9 లక్షలు అక్రమంగా తీసుకున్నాడుని తెలిపారు.పాసుబుక్ లేకుండా ఎరువులు ఇవ్వాలని తమను డిమాండ్ చేయగా అందుకు అంగీకరించలేదని వీరభద్రరావు తెలిపారు.వీరు కాంగ్రెస్ పేరుతో ఇటువంటి దందాలు చేస్తూ గ్రామంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనీ తెలిపారు. ఎరువులను రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేస్తుంటే కాంగ్రెస్ కు చెందిన రైతులు కూడా గొడవలు ఎందుకు చేస్తున్నారని వారిని నిలదీశారని తెలిపారు. నేటి వరకు అంతా సవ్యంగానే ఎరువులు పంపిణీ జరుగుతుందని కాంగ్రెస్ కు చెందిన రైతులు సైతం ఎరువుల పంపిణీ విధానాన్ని అభినందించారని తెలిపారు. ఎటువంటి అవకతవకలకు,రాజకీయాలకు తావు లేకుండా భూమి ఉన్న ప్రతి ఒక్కరికి పాసుబుక్ ఆధారంగా వచ్చిన ప్రతి రైతుకి ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ రైతులు వారికి తెలిపారని తెలిపారు.మీకు దమ్ము ధైర్యం ఉంటే మీ కాంగ్రెస్ నాయకులతో కమిటీ వేసుకొని విచారణలో తాను తప్పు చేసినట్లు రుజువైతే సొసైటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని మాదినేని వీరభద్రరావు సవాల్ విసిరారు. పైన పేర్కొన్న ఐదుగురు నిత్యం సెటిల్మెంట్, ఇసుక దందా, గ్రావెల్ దందా చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి అరాచకవాదులు కాంగ్రెస్ పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్నారని,దీనిని ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు గుర్తించాలని వారు కోరారు. రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని,వచ్చిన యూరియాను ఏ ఒక్క రైతు నష్టపోకుండా పొలం ఉన్న ప్రతి రైతుకి ఎరువులు అందిస్తున్న ఘనత లక్ష్మీపురం సొసైటీకి దక్కుతుందన్నారు.కాంగ్రెస్ పేరు చెప్పుకుంటూ మోసం చేయటం వారికి అలవాటుగా మారిందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూలులో ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి,ఆక్రమించుకొని చుట్టాల పేరు మీద పాసుబుక్ చేయించిన చరిత్ర వారిదని తెలిపారు.విలేకరుల సమావేశంలో షేక్ జాన్ మియా,పుచ్చకాయల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.




## సంబరాలు కాదు... వాగ్దానాలు నెరవేర్చండి

- **రైతులకు నష్టపరిహారం, కార్మికులకు న్యాయం చేయాలి**
- **పెద్దపల్లి కలెక్టరేట్ ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ధర్నా**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 24 (డిడి9 వార్త):**

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చినా, రెండేళ్లు గడిచినా ప్రజల జీవన పరిస్థితుల్లో మార్పు కనిపించలేదని విమర్శించారు. డిసెంబర్ 9న ప్రభుత్వం జరుపుకోబోతున్న సంబరాలకు బదులుగా గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, ఆడ బిడ్డలకు నెలకు రూ.2,500, వృద్ధాప్య-వితంతు పెన్షన్‌ను రూ.4,000కు పెంపు, వికలాంగులకు రూ.6,000, రైతు రుణాల మాఫీ, ఆటో కార్మికులు, కూలీలకు ఏడాదికి రూ.12,000, నిరుద్యోగులకు నెలకు రూ.3,000, పంటలకు బోనస్ వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. తాజా అకాల వర్షాలతో పత్తి, వరి, మొక్కజొన్న, సోయా తదితర పంటలు దెబ్బతిన్నాయని, అయితే సీసీఐ పత్తి కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ శాతం, నల్లబడిన పత్తి పేరుతో కొనుగోలు నిరాకరించడం రైతులను మార్కెట్లో తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితిలోకి నెట్టేస్తోందని ఆరోపించారు. సీసీఐ అధికారులు దళారులతో కుమ్మక్కై లాభాలు పంచుకుంటున్నారన్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం అమెరికా పత్తి దిగుమతులపై ఉన్న 11% సుంకాన్ని డిసెంబర్ వరకు తొలగించడం దేశీయ రైతులకు భారీ నష్టం కలిగించే నిర్ణయమని అన్నారు. తడిసిన పంటలన్నింటిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, ఈసంపల్లి రాజేందర్, ఆదేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, పెండ్యాల రమేష్, మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, తూళ్ళ శంకర్, తీగుట్ల రాములు, కలువల రాయమల్లు, అలాగే అరుణోదయ కళాకారులు రామస్వామి, ఓదెలు సహా సుమారు 100 మంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐటీడీఏ సంక్షేమ పథకాలు ప్రతి గిరిజన కుటుంబానికి అందాలి

**భద్రాచలం, నవంబర్ 24 (డిడి9 వార్త)**

గిరిజనుల సంక్షేమం కోసం ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా సంబంధిత యూనిట్ అధికారులు క్రియాశీలకంగా కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ స్పష్టం చేశారు.



సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన 'గిరిజన దర్బార్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుమూల ఆదివాసి ప్రాంతాల నుంచి వచ్చి తమ అర్జీలను సమర్పించిన గిరిజనుల నుండి పీవో బి. రాహుల్ స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ఆయన వాటిని సంబంధిత యూనిట్ అధికారులకు పంపుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు.

గిరిజన దర్బార్‌లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు విడతల వారీగా అందించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని పీవో బి. రాహుల్ వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్‌సీఓ గురుకులం అరుణ కుమారి, ఏడీఎంహెచ్ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు, డీటీఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పీవీటీజీ అధికారి గన్యా, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ఈఓ లింగానాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ మరియు వివిధ శాఖల సిబ్బంది మోహన్, భార్గవి, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతిలేని గ్రావెల్ తరలింపు

- **మూడు ట్రాక్టర్లు సీజ్, భారీ జరిమానా!**
- **అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు-- భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు హెచ్చరిక**



**భద్రాచలం, నవంబర్ 24 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణంలో అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు సోమవారం పట్టుకున్నారు. అక్రమ రవాణాపై సమాచారం అందుకున్న భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఈ ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు.

సీజ్ చేసిన ట్రాక్టర్లపై రెవెన్యూ శాఖ భారీగా పెనాల్టీ విధించింది. ఈ సందర్భంగా తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... అక్రమంగా గ్రావెల్ మట్టిని లేదా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల భద్రాచలం పట్టణ శివారులో గోదావరి గర్భం నుంచి అక్రమంగా ఇసుకను తవ్వుతున్నారనే సమాచారం రావడంతో ఆ ప్రాంతంలో ట్రెంచ్ కొట్టించడం జరిగిందని గుర్తుచేశారు.అదేవిధంగా, పట్టణంలో అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టి రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో ఈ మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నామని తెలియజేశారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# దళిత నాయకుడిపై దాడి

- **కేసు నమోదు చేయని పోలీసులపై డి.ఎస్.పి ఆగ్రహం**
- **నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి, లేదంటే జిల్లా వ్యాప్తంగా నిరసనలు: రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 24 (డిడి9 వార్త):**

పెద్దపల్లి జిల్లాలో ధర్మ సమాజ్ పార్టీ (డి.ఎస్.పి) జిల్లా నాయకుడు కనకం గణేష్‌పై నవంబర్ 11న రాత్రి రంజిత్ అనే బెల్ట్‌షాప్ నిర్వాహకుడు హత్యాయత్నం చేసి, కులదూషణ చేసిన ఘటనపై ఇప్పటికీ కేసు నమోదు కాకపోవడాన్ని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. విశారదన్ మహారాజ్ తీవ్రంగా ఖండించారు. 13 రోజులు గడిచినా హత్యాయత్నం కేసో, అట్రాసిటీ కేసో నమోదు చేయకపోవడం పోలీసుల దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని ఆయన విమర్శించారు. తగిన సాక్ష్యాలు ఉన్నప్పటికీ, సమాజం చాలామంది బాధితుడికి మద్దతుగా నిలిచినా పోలీసులు చర్యలు తీసుకోలేదని అన్నారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి బాధితుడికి రక్షణ కల్పించాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.






# 27న భద్రాద్రిలో విద్యార్థి మహా గర్జన ర్యాలీ

- **పోస్టర్లను ఆవిష్కరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

**భద్రాచలం, నవంబర్ 24 ( డిడి9 వార్త )**

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఈనెల 26న భద్రాచలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా విద్యార్థి మహా గర్జన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్స్ మరియు గురుకుల పాఠశాలలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. విద్యార్థుల స్కాలర్షిప్పు ఫీజు రియంబర్స్‌మెంట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, విద్యార్థుల మెస్ చార్జీలు, కాంట్రాక్ట్ వర్కర్ల హాస్టల్స్ అద్దె భవనాలు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. ఈ మహా గర్జన ర్యాలీకి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు.

# పైడాకుల అశోక్ నియామకం అభినందనియం..!!

- **ప్రతిభగల నాయకుడిగా ఎదుగులకు బాటలు,,**
- **జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి చెందు టకు కృషి,,**
- **కాంగ్రేసు నేత బొల్లుయమేష్ కుమార్ ముదిరాజ్,,**



**ఏటూరునాగారం క్రైంనవంబర్ (డి డి 9 వార్త )**

కాంగ్రేసు పార్టిని ముందుకు నడిపించి అభివృద్ధిచేయడంలొ పైడాకుల అశోక్ అందెవేసిన చేయిగా నిలిస్తున్నారు. కాంగ్రేసు సీనియర్ నేత బొల్లురమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు, తాడ్వాయిలో విలేకర్లతొ మాట్లాడారు, జిల్లాపగ్గాలు అతనికి అప్పగిస్తూ అధిస్టానం ఆదేశాలు జారీచేయడం ఎంతొ ఆనందకరమైన విషయమన్నారు, ఎంతొ ప్రతిభవంతుడు, ప్రజ్ఞాశాలి, అన్నివిధాలుగా అవగాహన కలిగి మిగతావారిని తెల్సికునె స్వభావం కలిగి ఉన్నారు. చిన్నా,పెద్దనకుండా ప్రతివిషయాన్ని అడిగి అవగాయన చేసుకుని, ఇతరులకు సులభతరంగా తెలిపే గునం గల వారన్నారు, ఇప్పటికే జిల్లావ్యాప్తంగా పట్టుసాదించారు, రెండొదఫాగా ఇంకాముందుకు నడిపిస్తు చేదొడు, వాదొడుగా నిలుస్తున్నారు, జిల్లావ్యాప్తంగా మండలాల్లొ మండలకమిటిలు, గ్రామకమిటిలు నాయకులు, కార్యకర్తలు,,అశోక్ నాయకత్వంపై బలంపుంజుకుందన్నారు, జిల్లాను అభివృద్ధిచేయడంలొ అశోక్ ప్రతిభగల నాయకుడన్నారు, మంత్రికి వెన్నంటి ఉండి ఎంతొకృషిచేస్తున్నాడన్నారు నాయకులె, కాకుండా యువకులు, మహిళలు అశోక్ కు వెన్నంటి ఉంటున్నారు.

# గోదావరిఖనిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు డిమాండ్

- **యువతకు విద్యా వనరులు అందుబాటులోకి తేవాలి: మద్దెల దినేష్**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 24 (డిడి9 వార్త):**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సెంట్రల్ లైబ్రరీను డీఎంఎఫ్ నిధులతో వెంటనే ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ జిల్లా కలెక్టర్‌ని కోరారు. మైనింగ్ ప్రభావిత జిల్లాల అభివృద్ధికి కేంద్రం కేటాయించిన డీఎంఎఫ్ నిధులు పారదర్శకంగా వినియోగించి ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డీఎంఎఫ్ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా వేల కోట్ల నిధులు మైనింగ్ ప్రాంతాల అభివృద్ధికి సిద్ధంగా ఉన్నాయని కేంద్ర మంత్రులు పేర్కొన్నప్పటికీ గోదావరిఖని సెంట్రల్ లైబ్రరీ ప్రతిపాదనపై ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కో" అనే కందుకూరి సూక్తిని ఉదహరిస్తూ జ్ఞానం అందరికీ అందుబాటులో ఉండేందుకు కేంద్ర గ్రంథాలయం అత్యవసరమని దినేష్ అన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలు, మైనింగ్ ప్రభావిత ప్రాంతాల యువత ఉద్యోగ శిక్షణ కోసం ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను ఆశ్రయించి ఆర్థిక భారం పడుతున్నందున ప్రభుత్వ/సింగరేణి స్థలం సేకరించి లైబ్రరీను తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

